# వృక్షంమణి ఫౌండేషన్ – నా అభిప్రాయాలు

తే: 01-05-10

ఆ రోజు 13-04-2008. ఆదివారం. అందరూ 13 దురదృష్ట సంఖ్య అంటారు. కానీ నా విషయంలో అదే నా అదృష్టసంఖ్య అయింది. ఆ రోజే నేను ఈ "వృషాంమణి ఫౌండేషన్" వారు నిర్వహించిన ఇంటర్వ్యూ, పరీక్షలకు హాజరయ్యాను. అప్పుడు నాకు ఈ ఫౌండేషను పేరుకూడా పూర్తిగా తెలియదు. ఎందుకంటే నేను మా సారు చెప్పిన "ఋషీవాణీ ఫౌండేషను" అనేదే నిజమని నమ్మాను. పరీక్షను రాసాను. ఇంటర్వ్యూ మొదలు. అంతమందిలో నేనే మొట్టమొదటి వాడిని. గుండెల్లో రైళ్లు పరుగెడుతున్న భయం.. జీవితంలో ఎదుర్కొనియే ఇంటర్వ్యూలలో మొదటిది. చాలా టెన్షన్ ఫీలవుతూ రూమ్ కి సమీపించాను. అప్పుడు ఒక వ్యక్తి నన్ను పిలిచి అదేదో మంత్రగాడిలా నా భయాన్ని, రైళ్లను తీసి అవతల పడేసాడు. అతను వెంకటప్పయ్య సర్. తరువాత వచ్చిన ఉత్సుకత ఆత్మవిశ్వాసంతో త్రయావధానం (ముగ్గురు ఇంటర్వ్యూ చేసారు) ను ఎదుర్కొన్నాను. జవాబులు నేను చెప్పినవి నాకే ఆశ్చర్యపరిచాయి. నేను సమాజం గురించి నాకు తెలిసింది అంతగా ఆలోచిస్తున్నానా?.. అనిపించింది. నన్ను నేను ప్రశంసించుకోకుండా ఉండలేక పోయాను. తరువాత వాళ్లు కూడా అదే చేసారనుకోండి.. అది వేరే విషయం. బయట వేచి ఉన్న నా అయిదుగురు మిత్రులకు విశేషాలు వివరించాను.. వాళ్లు కూడా ఊపిరి పీల్చుకున్నారు. తరువాత రూ|| 500/- (ఛార్జీలకు) నాగమల్లేశ్వరావు అనే వ్యక్తి నుండి అందుకుని ధన్యవాదాలు తెలిపాను.

తమాషా ఏంటంటే..! అంతవరకు నేను చూసింది ఆయనను మాత్రమే. అందుకే ఆయనే ఫౌండర్ అనుకున్నా..

→ ఈ విధంగా నా ఎంపిక జరిగింది.

నా అనుభవాలు:-



నేను ముందునుంచి ఇంగ్లీషు అంటే ఆసక్తి కనబరిచాను. తెలిసిందే అయినా ఇక్కడ మళ్లీ 'spoken English' క్లాసెస్ వల్ల మంచి పట్టు లభించింది ఇప్పుడు నన్ను ఎవరూ ఒక తెలుగు మీడియం విద్యార్థిని గుర్తుపట్టలేరు.

ఇక్కడి కొచ్చాక భిన్నత్వంలో ఏకత్వం అనుభవం అయింది. 13 మందిమి 13 రకాల మనస్తత్వాలతో ఉన్నాం. దాంతో పెద్దయ్యాక సమాజంలో ఎలా మెలగాలన్నది బోధపడింది.

లీడర్‌షిప్ స్కూల్ లో నేను లీడర్ అయ్యే అవకాశం వచ్చింది. అది మామూలుగా కాదు. ఓటింగ్ ద్వారా మెజారిటీ తో గెలిచాను. అప్పుడర్థమయింది. ఈ లీడర్స్ కి లీడర్ గా ఉండే లక్షణాలు నాలో ఉన్నాయని. నేను ఒక విధానం ప్రతిపాదించాను. అది పనులు విభజన అందరికి వంతు వస్తుంది చివరికి లీడర్‌గా కూడా. అయితే అది నిజంగా ఈ స్థితిలోనే చేయాల్సింది ఎందుకంటే అనుభవం కోసం. కానీ తరువాత టైట్ కాలేజి షెడ్యూల్స్ వల్ల అది విజయవంతం కాలేదు. దీని వల్ల నేను ఎలా నాయకత్వం వహించాలో నేర్చుకున్నాను.

ముందునుండి నేను వక్తృత్వ పోటీలలో మొదట ఉండేవాడిని. ఇక్కడ నిర్వహించిన 'Brain storm' నాకు చాలా సాయపడింది. గ్రూప్ లీడర్ గా పరాజయాలలో ఓర్పు పట్టుని ప్రశంసల దాకా నడిపించాను రవిసర్ నిర్వహించిన వాటిలో అత్యధిక % మా గ్రూప్ ది వ్యక్తిగతంగా నాది అని చెప్పుకోటానికి గర్విస్తాను.

ఒకరోజు కార్మిక నగర్ లో సర్వేకి వెళ్లాం. అక్కడ చూశాను. హైదరాబాదు మురికివాడల్ని. వారి జీవనస్థితిని చూసి కళ్లు చెమర్చాయి. ఏదో చేయాలి. అన్న తపన పెరిగింది.

వరదలు.. భూకంపం.. వృద్ధాప్యఘోష.. క్రితం సంవత్సరం సంభవించిన వరదల్లో కృష్ణమ్మ విలయ తాండవం చేసింది.

చిన్నప్పటి నుండి విద్యార్థులను అడిగి 50 పైసలు, రూపాయి 3 విరాళంగా ఇవ్వటమే చేసా. కానీ ఈ ప్రస్థానంలో ప్రయాణాన్ని, నా స్వహస్తాలతో సేవ చేసే భాగ్యం వచ్చింది. ఈ ఫలాలు అందుకున్న వారిలో నా బంధువులు కూడా ఉన్నారు. ఈ సేవ విలువ నాకర్థమయింది.

ఎందరో గొప్పవాళ్ళు, సాధారణంగా అందరూ వారి అప్పాయింట్ మెంట్ కొరకు పడిగాపులు కాస్తారు. కానీ అలాంటి మహామహులు ఇంటర్మీడియట్ చదువుతున్న మా వద్దకు వచ్చి వారి విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, అనుభవ సారాన్ని బోధించారు. వారి మాటలకు ఉద్వేగానికి గురికాని సందర్భం ఉండదు.

హైదరాబాదు.. ఒక మహానగరం. ఎవరయినా వెళితే వారిదే మా పల్లెల్లో గొప్ప. అలాంటి హైదరాబాదులో రెండు సంవత్సరాలు పాటు చదువుతానని కల్లోనైనా ఊహించలేదు.

రోజూ కాలేజికి నడిచి వెళ్ళటమంటే !! అనుకునే వాడిని కార్తీ తరువాత బోధపడింది. ప్రపంచంలో పేదల బాధలను కేవలం [illegible] 15 నిమిషాల వ్యవధిలో ఈ రోడ్డు వెంబడి వెళ్తూ తెలుసుకోవచ్చును.

ఈ కార్పొరేట్ కాలేజీలో కూడా ఒక ప్రత్యేక గౌరవం. ఈ గౌరవాన్ని మా ప్రవర్తన లో ఇంకా పెరిగేలా చేసాం.

* చిన్నప్పటి నుండి విదేశాలకు వెళ్ళకూడదు అని గట్టి నిశ్చయంతో ఉండేవాడిని. కానీ తరువాత చక్రధర్ సర్ ని చూశాక నిశ్చయం మార్చుకున్నాను. ఇక్కడి నుండి తరలిపోయిన విజ్ఞానాన్ని తిరిగి సంపాదించి నా దేశ ప్రజలకు పంచి పెడతాను.

* నాలో చూసుకున్న మార్పులు... 

- మొదటి నుండి అందరితో నేను సరదాగా ఉంటాను. నాకు కలివిడితనం ఎక్కువ. అది ఇక్కడికి వచ్చాక ఇంకా పెరిగింది.

- చిన్నప్పటి నుండి నన్నెరిగిన వారు అనే మాట - "నువ్వు చదువుకి తప్ప దేనికి పనికిరావురా! పుస్తకాల పురుగువి." కానీ అది మారింది. ఇక్కడ మొదలైన పిచ్చి ఫార్ములాస్ నాకు విసుగు తెప్పించాయి.

- నా సృజనాత్మకత పెరుగుతూ వచ్చింది. ఉదాహరణకు నేను expect చేసిన వస్తువులు మార్కెట్ లోకి ప్రవేశపెట్టబడ్డాయి. నేను చాలా సంతోషించాను.
  Eg: Duel sim, Typing అవసరం లేని కంప్యూటర్, T-rays. etc— ఇవి నేను ఒక శాస్త్రవేత్త కావచ్చు అనే కాన్ఫిడెన్స్ పెం-చాయి.

- రాజకీయాల గురించి బాగా అవగాహన ఏర్పడింది. స్కూల్లో G.K లో first. ఇక్కడికొచ్చాక కొంచెం తగ్గింది. ఎందుకంటే foundation - college - foundation గా ఈ రెండు సం॥లు గడిచిపోయాయి.

- సినిమాలు కేవలం వినోదం అనుకున్నాను. కానీ సంచలనాత్మక AVATAR, 2012 వంటి అద్భుతాలు, అరుంధతి వంటి fiction సినిమాలు యుగానికొక్కడు లాంటి చారిత్రాత్మక చిత్రాలు నా ఆలోచనా విధానాన్ని మార్చివేశాయి. పరిధులను దాటి ఆలోచిస్తేనే కొత్త వస్తువులు సృష్టించబడతాయి. అని అర్థమయింది. ఇంకా చెప్పాలంటే మంచి సినిమా ఉంటే మా సార్ మమ్మల్ని పంపించేవారు. కానీ ఒకసారి బలహీన క్షణాలలో నేను ఒక తప్పు చేయవలసి వచ్చింది.

సర్కార్ లో ఉన్నప్పుడు క్లాసంతా నా అల్లరే.. టీచర్స్ నా క
డౌట్స్ గురించి స్టాఫ్‌రూమ్ లో చర్చించుకునేవారు. అలాంటిది.
నేను ఇక్కడ కాలేజీలో కేవలం ఒకే ఒక్కసారి క్లాస్ లో
డౌట్ అడిగా. (కౌన్సిలింగ్ అవర్స్ లో అడిగినవి ప్రధానం కాదు)

ఇంటర్ లో నా విజయాలకు అడ్డుకట్టు పడింది అన్నది. ఒప్పు
కోవలసిన సత్యం. నిజంగా టెన్త్ తరువాత అందరు చెప్తారు.
'ఇంటర్మీడియట్' అంటే 'ఇంటర్-ఈడియట్' అని. అది
దృష్టిలో పెట్టుకున్నా.. నేను నాదైన లక్ష్యాలు సాధించలేదు.
→ అదృష్టం.. ఇంటర్-ఈడియట్ ని మాత్రం కాలేదు.

నాకు ఖచ్చితంగా తెలిసిన విషయం ఏంటంటే...
నా జీవితం ఆధారంగా గీసిన గ్రాఫ్ లో



గీత క్రిందికి వచ్చింది. అది ఖచ్చితంగా నాలో ఉన్న గర్వాన్ని
నాశనం చేసి మరింత.. మరింత.. ఎత్తుకు దూసుకుపోవడానికే
అన్నది నిజం.

కోల్పోయింది తిరిగి గెల్చుకోవడానికే అన్నది నేను బలంగా
నమ్ముతాను. నిజమే గెల్చుకుంటాను...
లక్ష్యాన్ని చేధిస్తాను...

B. Aditya Goud.
ADD Colour to your Life
(signature)

ప్రథమంగా ప్రొడక్షన్ లో నా చేరిక అనేది.. నా జీవిత చరిత్ర
లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయం.
లభించిన ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ
దుర్వినియోగం చేయను.. నా ఎంపిక ఒక గొప్ప బాధ్యతను
నా భుజస్కంధాలపై ఉంచింది..